ప్రజాశక్తి
ఆదివారం 2 మార్చి 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలోని ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, బిఎస్ఆర్ జూనియర్ కళాశాల, ప్రియదర్శిని జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాలలో పరీక్షలను నిర్వహించారు. ఈ మూడు పరీక్ష కేంద్రాలలో మొత్తం 1143మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా 47మంది గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు పటిష్టంగా చేపట్టారు. విద్యార్థులను చెక్ చేసి పరీక్ష కేంద్రాలలోకి పంపించారు. పరీక్ష కేంద్రాలను సిఐ గంగాధర్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.

పరీక్ష కేంద్రంలో వెళ్తున్న విద్యార్థులు

వాహనదారులపై చలానా కొరడా..!

ప్రభుత్వం వాహనదారులపై నిబంధనల పేరుతో చలానా కొరడా ఝుళిపిస్తోంది.. శనివారం నుంచే రాష్ట్రంలో ట్రాఫిక్ నిబంధనలు అమల్లోకి తీసుకొచ్చింది. వాహనదారులు రోడ్డు భద్రత పాటించాల్సిందే. ఇటీవల కాలంలో మద్యం, ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడ్డ జనం వాహనాలు అడ్డదిడ్డంగా తిప్పుతున్నారు. నెల్లూరు నగరంలో యువత రాత్రి, పగలు తేడా లేకుండా స్కూటర్లు, బైక్స్, కార్లను రోడ్లపై రయ్ రయ్ అనిపిస్తున్నారు. కనీసం నియమ నిబంధనలు పాటించకుండా రోడెక్కుతున్నారు. ఇది నిత్యం జరుగుతున్న ప్రక్రియ రాష్ట్ర ప్రభుత్వానికి నగదు అవసరం వచ్చినప్పుడల్లా రూల్స్ గుర్తుకు రావడం పట్ల ప్రజలు వ్యతిరేకత వస్తుంది. భారీగా చలానాలు విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై పోలీసులు పట్టుబడితే జేబులకు భారీగా చిల్లుపడాల్సిందే..

అమల్లోకి వచ్చిన నియమాలు - భారీగా వసూళ్లకు శ్రీకారం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం శనివారం నుండి రోడ్డు భద్రతా నియమాలు కట్టుదిట్టం చేసింది. ఇప్పటికే నగరంలోనూ, జిల్లా వ్యాప్తంగా ట్రాన్స్‌పోర్ట్, ట్రాఫిక్, సివిల్ పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తూ భారీగా చలానా రాస్తున్నారు. ప్రతి రోజూ సాయంత్రం నగర రోడ్లపై ట్రాఫిక్, సివిల్ పోలీసులు గస్తీ నిర్వహిస్తున్నారు. ప్రధానంగా మద్యం సేవించి వా హనం నడిపే వారి నుండి భారీగానే చలానా తీసుకుంటున్నారు. తాజాగా ప్రభుత్వం నిబంధనలు మరింత కఠిన తరం చేసింది. రోడ్డు భద్రతా నియమాలు అనుసరించి వాహనాలు నడపాలని పోలీసులు వాహనాదారులకు విజ్ఞప్తి చేశారు. రహదారి భద్రత

రాజాజేశ్వరి గుడి వద్ద టిఫిన్ కోసం రోడ్లపైనే వాహనాలు నిలిపేస్తున్న దృశ్యం

మనందరి భాధ్యతగా నిర్వహిస్తాం, .రోడ్డు ప్రమాదాల నియంత్రణలో ప్రతి వాహనదారుడూ పోలీసులకు సహకరించాలని పోలీసు పాలకులు కోరారు. ఎఎస్‌పి సౌజన్య, ట్రాఫిక్ సిఐలు రామకృష్ణ, వెంకటరెడ్డి మీడియాకు వివరించారు. శనివారం నుండి కొత్త చలానాలు అమల్లోకి వస్తున్నందున ప్రజలందరూ విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, తమ వాహనాలకు సంబంధించిన ఉపయోగంలో ఉన్న డాక్యుమెంట్లు అన్నీ వాహనంలో ఉంచుకోవాల్సి ఉంటుంది. ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పని సరిగా వినియోగించాలి. గతంలో హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే రూ.135 చలానా ఉండేది. ఇప్పుడు దానిని రూ.1000 పెంచారు. .దాదాపు అన్నింటికి భారీగా పెంచారు. ప్రతి వాహనదారుడు లైసెన్స్, రిజిస్ట్రేషన్, బీమా డాక్యుమెంట్స్ తప్పని సరిగా తమ వాహనంలో ఉంచుకోవాలి. హెల్మెట్, ఉండాలి. కార్లు, ఇతర వాహనదారులు సీటు బెల్టు ధరించాలి, మద్యం తాగి డ్రైవింగ్ చేయకూడదు. దీనిని కఠినంగా అమలు చేయనున్నారు. వాహనదారులు కేంద్ర మోటార్ వెహికల్ చట్టం గురించి తెలుసుకోవడం, ట్రాఫిక్ నియమాలను పాటించడమే అవగాహన కల్పించనున్నారు. దీని ద్వారా రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని ప్రభుత్వం భావిస్తోంది.

నో రూల్..డోంట్ కేర్..!

ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన రవాణా చట్టంలో మంచిదైనప్పటికీ దీనిని కొందరు పట్టించుకోవడంలేదు. ప్రభుత్వం మద్యం షాపులు, బార్లకు అనుమతిచ్చింది. నెల్లూరు నగరం తోపాటు, జిల్లా వ్యాప్తంగా ఎక్కడ పడితే అక్కడ మద్యం దొరుకుతోంది. జాతీయ రహదారి పక్కనా అందుబాటులో ఉంటుంది. దీంతో వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారు. నెల్లూరు నగరంలో సాయంత్రం 5 గంటల నుంచే యువత హల్‌చల్ చేస్తున్నారు. తాగేసి రయ్ రయ్ మంటూ పరుగులు పెడుతు న్నారు. దీనికి తోడు ఇతర మత్తు పదార్థాలు తీసుకునే యువకులు ఎవరినీ లెక్క చేయడం లేదు. రాత్రి 10 గంటల తరువాత వాహనాల పోటీ స్పీడ్‌కు అడ్డూ అదుపు లేకుండా ఉంది. ఇక నగరంలో రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలిపేస్తున్నారు. వాహనాలకు అనుమతుల విషయం పక్కన పెడితే కనీసం నిబంధనలు పాటించడం లేదు. వాహన దారుల నుంచి చలానాలు వసూళ్ల చేయడం పట్ల శ్రద్ధపెట్టకుండా, ప్రజలకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ నిబంధనలు ఉండాలని ప్రజలు కోరుతున్నారు.

పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి -నెల్లూరు :నగరంలోని న్యూమిలిటరీ కాలనీలో కలెక్టర్ ఆనంద్ ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా ఒకటో తేదీన ప్రతి ష్టాత్మకంగా పేదలకు అందిస్తున్న పింఛన్ల పంపిణీలో భాగంగా శనివారం వేదాయ పాలెం సమీ పంలోని న్యూమిలిటరీ కాలనీలో లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి కలెక్టర్ ఆనంద్ పింఛన్లు పంపిణీ చేశారు పలువురు లబ్ధిదారులు ఒకటోతేదీ ఉదయమే తమ ఇంటి వద్దకు అధికారులే వచ్చి పింఛన్లు అందించడం పట్ల కలెక్టర్‌తో తమ సంతోషాన్ని పంచుకున్నారు.విఆర్‌వో ప్రమీల, వెల్ఫేర్ సెక్రటరీ మోజఫ్ పాల్గొన్నారు.

పింఛన్లు అందజేస్తున్న కలెక్టర్ ఆనంద్

ఉచిత వైద్య శిబిరం

నెల్లూరు :రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు నేపథ్యంలోమహిళా దినోత్సవం వారోత్సవాలలో భాగంగా ఎస్‌పి జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు, ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్‌లో మెడికల్ క్యాంప్, ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్ర మాలను అదనపు ఎస్‌పి(అడ్మిన్) సి హెచ్.సౌజన్య ప్రారం భించారు. ఆమె మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమన్నారు. నగర డిఎస్ పి సింధుప్రియ , ఏఆర్ డిఎస్పీ చంద్రమోహన్, డిసిసి సిఐ నాగేశ్వరమ్మ, జనరల్, గైనిక్, డెర్మటాలజీ, డెంటల్ డాక్టర్లు: డాక్టర్ మధులేఖ, డాక్టర్ గులాబీ, డాక్టర్ దీప్తి, డాక్టర్ హిమఅనురాగ్, డాక్టర్ ప్రఖ్య, డాక్టర్ ప్రసన్న, డాక్టర్ మంజు, ఎంజిఎం శేఖర్ రెడ్డి, ఏఒ సుధీర్ బాబు, ఎంఒడి నరసింహారెడ్డి ఉన్నారు.

నోట్ పుస్తకాలు పంపిణీ

-గుడ్లూరు : గుడ్లూరు మెయిన్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న భవిత పాఠశాలలో చదువుతున్న వికలాంగ విద్యార్థులకు కావలి రోటరీ క్లబ్ ఆఫ్ ప్రెసిడెంట్ స్వర్ణలత అవసరమైన ప్రత్యేక వస్తువులు క్లాత్ కిడ్స్ వాటర్ బాటిల్స్ పెన్నులు, నోటు పుస్తకాలు, పలకలను శనివారం ఉచితంగా అందజేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపిడిఒ వై వెంకటేశ్వరరావు కావలి రోటరీ క్లబ్ సభ్యులను అభి నందించారు. భవిత పాఠశాల టీచర్స్ శరత్ స్కూలు కాంప్లెక్స్ చైర్మన్ కే రామ్మోహన్ దాతలు కుమార వర్మ సుధాకర్ వి ప్రసాద్ యాసీన్ భాష ఉన్నారు.

'మాలకొండ'లో ఎంపి 'కలిశెట్టి'

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : మండలంలోని మాలకొండలో వెలసిన శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారిని విజయ నగరం ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు దర్శిం చుకున్నారు .రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నారా చంద్రబాబు నాయుడుకు ఉప ముఖ్య మంత్రివర్యులు పవన్ కళ్యాణ్ , విద్యఐటీ శాఖా మంత్రి నారా లోకేష్‌లకు ఆరోగ్యాన్ని, శక్తిని ప్రసాదించాలని,రాష్ట్ర ప్రజలు, విజయనగరం పార్లమెంట్ పరిధిలో గల ప్రజలు క్షేమంగా ఉండాలని కోరుకున్నట్లు ఆయన వెల్లడించారు.స్థానిక టిడిపి నాయకులు ఉన్నారు.

ఉపాధి కల్పనతో అభివృద్ధికి బాటలు

ప్రజాశక్తి -నెల్లూరు :పేదలకు సంక్షేమం అందిస్తూనే, యువతకు ఉపాధి కల్పన ద్వారా అభివృద్ధికి బాటలు వేసే బడ్జెట్ రూపొందించారని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. శనివారం నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ లో సమీక్షలు నిర్వహించిన మంత్రి నారాయణ అనంతరం పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు అవసరమైన సదుపాయాల గురించి రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, ఇతర ముస్లిం మత పెద్దలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.మంత్రి మీడియాతో మాట్లాడుతూ అణగారిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు బడ్జెట్ లో పెద్దపీట వేసిన చేతల ప్రభుత్వం తమదన్నారు. ఓవైపు పేదలకు సంక్షేమం అందిస్తూనే, మరోవైపు యువతకు ఉపాధి కల్పించడం ద్వారా అభివృద్ధికి బాటలు వేసే బడ్జెట్ రూపొందించా మని తెలిపారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ , జిల్లా కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, డిప్యూటీ మేయర్ తహసిన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి నారాయణ

అమలుకు నోచని ప్రభుత్వ ప్రకటనలు

నష్టానికి ధాన్యం అమ్ముకుంటున్న రైతు

ప్రజాశక్తి-నెల్లూరు :రైతు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని జిల్లా అధికారులు ఆర్భాటంగా ప్రకటనలు చేస్తున్నారని ఎపి రైతు, కౌలురైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. శనివారం నెల్లూరు నగరంలోని డాక్టర్ రామచంద్రా రెడ్డి భవన్లో ఆయా సంఘాల నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతు నుంచి ధాన్యం కొనుగోలు చేసిన దాఖలాల్లేవన్నారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడం కోసం కేంద్రాల వద్దకు పోతే కేంద్రానికి ట్యాగ్ చేసిన మిల్లుల నుంచి బ్యాంక్ గ్యారంటీలు రాలేదని, తేమ కొలిచే మిషన్లు చెడిపోయాయని, గోతాలు అందుబాటులో లేవని ఏదొకసాకు చెప్పి వడ్లు తీసుకుని రావద్దని అదికారులు సమాధానం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. జిల్లాలో వరికోతలు ముమ్మరంగా జరుగుతున్నప్పటికీ రైతులు పండించుకున్న ధాన్యం అమ్ముకోవడం కష్టతరమైందన్నారు. రైతులు తాము పండించిన ధాన్యం నిల్వ చేసుకొనుటకు అవకాశం లేక రోడ్లపైన రాశులుగా పోసుకుంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వరికోత కోయగానే నిల్వ చేసుకొనేందుకు అవకాశం లేనందున రోడ్లపై పోసుకోలేక మిల్లర్ల వద్దకు పోతే వారు తేమ, తాలు, తరక ఉందని తాము కోరిన ధరకు ఇస్తేనే కొనుగోలు చేస్తామని చెబుతున్నారన్నారు. 'ఏ' గ్రేడ్ రకం ధాన్యం పుట్టి రూ.17వేలకు అడుగుతు న్నారన్నారు. ఓ వైపున ధర తగ్గిస్తూ.. మరోవైపు పుట్టికి 850 కేజీలు తీసుకోవాల్సి ఉండగా కనీసం 919 కేజీల తూకంతో తీసుకుం టున్నారన్నారు. తేమ శాతం 17లోపు ఉన్నా తూకంలో మోసం చేస్తున్నారన్నారు. రైతులను రక్షించేందుకు, ఈ పరిస్థితిని నివారించేందుకు కొనుగోలు కేంద్రాలలో తగిన సిబ్బంది, పరికరాలు, గోతాలు ఉండేలా ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పులిగండ్ల శ్రీరాములు, ఎపి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుళ్లూరు గోపాల్, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు పొట్టే పాలెం చంద్రమౌళి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముత్యాల గురునాథం ఉన్నారు.

మాట్లాడుతున్న రైతు సంఘాల నాయకులు

నగరంలో 'అనుపమ' సందడి..!

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు నగరంలో ప్రముఖ సినీ నటి అనుపమ పరమేశ్వరన్ సందడి చేశారు. శనివారం మినీ బైపాస్ రోడ్ లోని గోయాజ్ సిల్వర్ జ్యూవెలరీ షోరూంను ప్రారంభించారు. అక్కడ ఆభరణాలను పరిశీలించారు. పెద్ద ఎత్తున చేరుకున్న అభిమానులతో ఆమె కొద్దిసేపు మాట్లాడారు. మీడియాతో మాట్లాడుతూ తాను సిల్వర్ జ్యూవెలరీ ట్రెడిషనల్ జ్యూవెలరీ ఇష్ట పడతానని, తనకు నెల్లూరు చేపల పులుసు అంటే చాలా ఇష్టం. వేడి వేడి అన్నం లో చేపల పులుసు వేసుకుతింటే బాగుంటుందన్నారు. త్వరలో రెండు కొత్త సినిమాలు పరదా , డ్రాగన్ తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాను అని తెలిపారు. మన్నికైన నాణ్యత గల ఆభరణాల సంస్థ గోయాజ్ సిల్వర్ జ్యూవెలరీ దక్షిణ భారతదేశం అంతటా వేగంగా విస్తరిస్తోందని, . నెల్లూరులోని మినీ బైపాస్ రోడ్, మాగుంట లేఅవుట్ లో వి.ఆర్.కె సిల్క్స్ ఎదురుగా అతి పెద్ద అంతస్తులలో 3,000 చదరపు అడుగులకు విశాలవంతమైనసిల్వర్ జ్యూవెలరీ 9వ స్టోర్‌ని ఇపుడు మన నెల్లూరు లో లాంచ్ చేశారని తెలిపారు. ఈనెల తొమ్మిదో తేది వరకు ఆఫర్లు ఇస్తున్నామని చెప్పారు. ప్రతి లక్షరూపాయలు విలువైన వెండి ఆభరణాలను కొంటే రూ .50,000 విలువైన డైమండ్ నెక్లెస్, చెవిపోగులు , రూ.50,000 విలువైన వెండి ఆభరణాలు కొంటే రూ.25 వేల విలువైన టెంపుల్ ఆభరణాలే, రూ.25 వేల విలువైన వెండి ఆభరణాలు కొంటే రూ .12,500 విలువైన గుండు మల్లా నెక్లెస్ ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు వేములూరు రవితేజ , వేములూరి ప్రియాంక, టిడిపి స్టేట్ లీడర్, ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే విజయ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నగరంలో షోరూంను ప్రారంభిస్తోన్న సినీనటి అనుపమ పరమేశ్వర్

మురుగునీరు పారుదలకు చర్యలు

ప్రజాశక్తి -నెల్లూరు :నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో మురుగు నీటి పారుదల సాఫీగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను కమిషనర్ సూర్య తేజ ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా ఈరోజు స్థానిక 5వ డివిజన్ సత్యనారాయ ణపురం, వైకుంఠపురం తదితర ప్రాంతాలలో కమిషనర్ శనివారం పర్యటించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఈ.ఈ రహంతు జానీ, వెటర్నరీ డాక్టర్ మదన్ మోహన్, హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రఘురాం, రెవిన్యూ ఆఫీసర్ ఇనాయతుల్లా ఉన్నారు.

సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి -నెల్లూరు : రూరల్ నియోజకవర్గంలోని 19వ డివిజన్ ను ఆదర్శంగా తీసుకోని మిగిలిన అన్ని డివిజన్లు అభివృద్ధికి స్థానిక కార్పొరేటర్లు, టిడిపి నాయకులు కృషి చేయాలని రూరల్ ఎమ్మెల్యే కోటారెడ్డి శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. రూరల్ నియోజకవర్గ పరిధిలోని 19వ డివిజన్, రామలింగాపురంలో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. జనసేన పార్టీ నాయకులు, సినీ నిర్మాత చిట్టమూరు ప్రవీణ్ కుమార్ రెడ్డి, టిడిపి నాయకులు జానా శివయ్య, డిష్ రమేష్, దార్ల వెంకటేశ్వర్లు, జల్లి కుమార్, కోరేం వెంకటేశ్వర్లు, కాయల మధు, కిరణ్, కరుణాకర్, జనసేన నాయకులు కాకు మురళి, బిజెపి నాయకులు శ్రీనివాసులు, మదన్ ఉన్నారు.

కాలనీల్లో సిపిఐ నాయకుల పర్యటన

ప్రజాశక్తి-కందుకూరు :నివాసాల సమీపంలో పక్కన ఉన్న ఖాళీ స్థలాల్లో పరిశుభ్రత లేకుండా, నివాసాల సమీపంలో రహదారి నిర్మాణాలు లేకుండా జీవనం నివసించటం సాధ్యమా అని సిపిఐ ప్రతినిధి బందం మున్సిపల్ అధికారులను ప్రశ్నించింది. శనివారం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పోకూరి మాల కొండయ్య, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు ఆధ్వర్యంలో సిపిఐ ప్రతినిధి బందం ఎస్‌కె హుస్సేన్, ద్రోణాదుల ఆదినారాయణ, బాల బ్రహ్మాచారి, ఉప్పుటూరి మాధవరావు, దుర్గాప్రసాద్, కోటేశ్వరరావు కోట రెడ్డి నగర్ ప్రాంతంలో పలు ప్రాంతాలను పరిశీలించారు. ఖాళీ స్థలంలో చెత్తాచెదారంతో పాటు పిచ్చి పొదలు అధికంగా ఉండటాన్ని పరిశీలించారు. సమస్యలకు పరిష్కారం చూపకపోతే ఆందోళన చేస్తామన్నారు.

పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని మాచవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జి మాల్యాద్రి ఆధ్వర్యంలో పాఠశాల వార్షికోత్సవ వేడుకలు శనివారం జరిగాయి. మాల్యాద్రి మాట్లాడుతూ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల చదువులకు ఎంతో ఖర్చు చేస్తుందని దానికనుగుణంగా ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులపై ప్రత్యేక దష్టి పెట్టి వారి ఉన్నత చదువులకు బాటలు వేయాలన్నారు. మాచవరంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు గ్రామస్తులు ,నాయకుల సహకారం ఎంత ఉందని వారి సహకారంతో విద్యార్థులకు అవసరమైన వసతులను కల్పిస్తున్నామన్నారు. విద్యార్థుల ఉన్నత విద్యకు పాఠశాలలోని ప్రతి ఉపాధ్యాయులు శ్రమిస్తూ నా ఆశయానికి తోడుగా ఉంటున్నారని, వారికి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. త్వరలో జరిగే పది పరీక్షల్లో విద్యార్థులు మంచి ప్రతిభ కనపరచాలని ఆకాంక్షించారు.మాచవరం గ్రామానికి చెందిన ఎడ్ల మనీష్ రెడ్డి విద్యార్థులకు అట్టలు, పెన్నులు అందించడం అభినందనీయమన్నారు. నాయకులు చిరంజీవి రెడ్డి, మహేంద్ర, సాదినేని మాల్యాద్రి, ఎంపీటీసీ-1 కె.శ్రీనివాసుల రెడ్డి, ఎంపీటీసీ-2 కోటేశ్వరరావు, ఎస్ఎంసి చైర్మన్ ఎన్.సుధీర్ రెడ్డి, వైస్ చైర్మన్ సిహెచ్ శైలజ ఉన్నారు.



మాట్లాడుతున్న ప్రధానోధ్యాయుడు మాల్యాద్రి

ముఖ ఆధారిత హాజరు తప్పనిసరి

నెల్లూరు :జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది అందరూ ఆఫీసులో విధిగా ముఖ ఆధారిత హాజరు వేయాలని రాష్ట్ర ప్రజారోగ్య కుటుంబ సంక్షేమశాఖ సంచాలకులు డాక్టర్ కె. పద్మావతి ఆదేశించారు. శనివారం నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ఒ చాంబర్‌లో జిల్లా అధికారులు, ప్రోగ్రామ్ అధికారులతో విడి విడిగా సమీక్ష నిర్వహించారు. ముఖ ఆధారిత హాజరు వేయని వారికి సమయపాలన పాటించని వారిపై చర్యలు ఉంటాయన్నారు. ప్రతి ఫైల్ కూడా ఇ - ఆఫీసు ప్రక్రియ ద్వారా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని పరిపాలనాధికారిని ఆదేశించారు.ఈ సమీక్షలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణాల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి -నెల్లూరు

నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ (నుడా) ఆధ్వర్యంలో నెల్లూరు నగరంతో పాటు పట్టణాల అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ ఆనంద్ నుడా కమిటీ సభ్యులు, అధికారులకు సూచించారు. శనివారం నగరంలోని వేదాయపాలెం గాంధీనగర్‌లో గల నుడా కార్యాల యంలో నుడా అథారిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టర్ ఆనంద్, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నుడా వైస్ ఛైర్మన్ సూర్యతేజ, నుడా అథారిటీ సభ్యులు హాజరయ్యారు. తొలుత 21 అజెండా అంశాలను కమిటీ ఆమోదం కోసం నుడా జూనియర్ అకౌంట్ ఆఫీసర్ సురేష్ చదివి వినిపించారు. కలెక్టర్ మాట్లాడుతూ నెల్లూరు నగర అభివద్ధితో పాటు నుడా పరిధిలోని ప్రాంతాల్లో మంచి లేఅవుట్లు వేసి ప్రజలకు తక్కువ ధరకు ఇంటిస్థలాలు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఒక ప్రత్యేక కార్యాచారణతో పనిచేయాలని పిలుపునిచ్చారు. నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ నెల్లూరు నగరంతో పాటు జిల్లాలోని పలు పట్టణాలు, పంచాయతీల్లో అన్ని అనుమతులతో ఎంఐజి లేఅవుట్లు, నుడా ఆధ్వర్యంలో లేఅవుట్లు వేసి తక్కువ ధరకు ఇంటి స్థలాలను ప్రజలకు అందించడమే లక్ష్యంగా పనిచే స్తామని చెప్పారు. ఇరిగేషన్, ఆర్ అండ్ బి ఎస్‌ఈలు దేశ్‌నాయక్, గంగాధర్, పరిశ్రమల శాఖ జిఎం ప్రసాద్, ఆర్డీవో వంశీకష్ణ, ముఖ్య ప్రణాళికాధికారి కె హిమబిందు, నుడా సెక్రటరీ పెంచలరెడ్డి, ప్రణాళికాధికారి ఎం హిమబిందు, అకౌంట్స్ ఆఫీసర్ హేమలత, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఈశ్వర్‌రాజు, డిటి దానియేలు ఉన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం

రాష్ట్ర బడ్జెట్‌పై 'ఇంటూరి' స్పందన

ప్రజాశక్తి-కందుకూరు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన మొట్టమొదటి పూర్తిస్థాయి బడ్జెట్లో సంక్షేమానికి అభివద్ధికి హామీలు అమలుకు సమ ప్రాధాన్యత ఇచ్చి స్వర్ణాంధ్ర నిర్మాణానికి బాటలు వేశారని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు.రాష్ట్ర బడ్జెట్‌పై శనివారం ఆయన స్పందించారు. వైసిపి చేసిన విధ్వంసాల నుంచి వ్యవస్థలను పునరుద్ధరిస్తూ అనేక సవాళ్లను, సంక్లిష్ట పరిస్థితులు ను అధిగమించి రాష్ట్రాన్ని పునర్నిర్మించాలా బడ్జెట్ రూపొందించిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఇంటూరి ధన్యవాదాలు తెలిపారు.

ఎంఎల్ఎ 'ఇంటూరి'

చెత్త తొలగింపునకు చర్యలు

ప్రజాశక్తి -నెల్లూరు : నగరంలోని తొమ్మిదో డివిజన్ పరిధిలో ఉన్న అల్లిపురం డంపింగ్ యార్డులో చెత్త తొలగింపు కార్యక్రమానికి మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, సర్వేపల్లి ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, కువ్వారపు బాలాజీ తదితర ముఖ్య నాయకులతో కలిసి శనివారం శంకుస్థాపన చేశారుఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం చెత్త పై పన్ను విధించి చెత్త ప్రభుత్వంగా మిగిలిపోయిందని, ప్రజలపై చెత్త పన్ను విధించి 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను మిగిల్చి పోయిందని విమర్శించారు. నుడా చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి,మునిసిపల్ కమీషనర్ సూర్యతేజ,పలువురు నాయకులు ,అధికారులు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చిన్నారికి సాయం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు అమలనాధుని వారి పాలెం ప్రాథమిక పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న చిన్నారి అక్షయకు ఎనిమిది నెలల కిందట తండ్రి మరణించాడు. వికలాంగురాలైన తల్లి ఆదిలక్ష్మి అనారోగ్యం కారణంగా పోషణకు ఇబ్బంది పడుతున్న కారణంగా వారి దీన స్థితి తెలుసుకున్న కందుకూరు "మానవత" స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ శశిధర్ రెడ్డి రూ. 5 వేలు ఆర్థిక సాయం చేశారు. మానవత సంస్థ కందుకూరు శాఖ ప్రారంభం లోనే మానవత్వాన్ని నిరూపించుకున్నారు. ప్రకాశం జిల్లా మానవత అధ్యక్షులు సోమిశెట్టి శ్రీనివాసులు, కందుకూరు మానవత అధ్యక్ష కార్యదర్శులు శశిధర్ రెడ్డి, గౌస్, ఓలేటి కొండల రావు, గేరా జైపాల్,శింగరాయ కొండ అధ్యక్షులు నారాయణ, జిల్లా కార్యదర్శి యలమందారెడ్డి , రమేష్ ఉన్నారు.

అర్హులందరికీ పింఛన్లు

ప్రజాశక్తి - లింగసముద్రం : మండల కేంద్రంలోని లింగసముద్రంలో జరుగుతున్న ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని మండల పరిషత్ అభివద్ధి అధికారి కట్టా శ్రీనివాసులు శనివారం పరిశీలించారు. అర్హులైన వారందరికీ పింఛన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉదయం నుంచి సచివాలయ సిబ్బందితో పాటు ఇతర శాఖల సిబ్బంది పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నారని సాధ్యమైనంత వరకు మొదటి రోజునే పెన్షన్దారులందరికీ పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. ఆయన పలువురికి పింఛన్ల నగదును అందజేశారు.

పింఛన్లు అందజేస్తున్న ఎంపిడిఒ శ్రీనివాసులు

ముగిసిన క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని బాలుర హైస్కూల్ మైదానంలో గత వారం నుంచి జరుగుతున్న కేపిఎల్ సీజన్ 4 క్రికెట్ పోటీలు అట్టహాసంగా శనివారం ముగిశాయి. ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించిన ఈ పోటీలు పట్టణ ప్రజలను, క్రికెట్ అభిమానులను బాగా అలరించాయి. వారం రోజుల పాటు ఆద్యంతం ప్రతి మ్యాచ్ రసవత్తరంగా సాగాయి. వివిధ జిల్లాల నుండి సెలెక్టెడ్ గా 16 జట్లు పాల్గొనగా పలు జిల్లాల తోపాటు తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల నుండి క్రీడాకారులు ప్రత్యేకంగా వచ్చి ఈ టోర్నమెంట్‌లో ఆడటం విశేషం. శనివారం జరిగిన ఫైనల్ మ్యాచ్లో ఒంగోలు ఏసీసీ జట్టు సింగరాయకొండ ఎస్కేసీసీ జట్టు తలపడగా ఒంగోలు జట్టు విజయం సాధించింది. చిరుపాటి వ్యత్యాసంతో శింగరాయకొండ జట్టు రన్నరప్ గా మిగిలింది. మొదటి బహుమతి లక్ష రూపాయలు, రెండవ బహుమతి యాభై వేలు రూపాయలు తోపాటు క్రికెట్ ట్రోఫీని ఇరు జట్లు అందుకున్నాయి. ఫైనల్ విజేతలకు అతిథులుగా విచ్చేసిన ప్రణవి వైద్యశాల డాక్టర్ నవీన్ కుమార్, ఉడ్ ల్యాండ్స్ హోటల్ కష్ణా, సీనియర్ ప్లేయర్ కొంగల నాగరాజు కలిసి బహుమతులను అందజేశారు. క్రీడాకారులను సీనియర్ ప్లేయర్ కొంగల నాగరాజు అభినందించారు. టోర్నమెంట్ బెస్ట్ బ్యాట్స్ మెన్ గా హరీష్, బెస్ట్ బౌలర్ గా రసూల్ శింగరాయకొండ టీంకు చెందిన ప్లేయర్లు కైవసం చేసుకున్నారు. టోర్నమెంట్ మ్యాన్ ఆఫ్ ది సిరిస్ గా ఒంగోలు టీమ్‌కు చెందిన బాలాజీ సాధించారు. కేపిఎల్ టోర్నమెంట్ కు విచ్చేసిన అతిధులకు, నాయకులకు, క్రీడాకారులకు, పట్టణ ప్రజలకు టోర్నమెంట్ నిర్వహకులు జలీల్, మస్తాన్ వలీ, రియాజ్, తాసిన్, నాగరాజు, నాయబా లు అభినందనలు తెలిపారు.

గెలుపొందిన జట్టు కప్ అందుకుంటున్న దృశ్యం

అవుట్‌సోర్సింగ్ విధానంలో శ్రమదోపిడీ

నెల్లూరు : అవుట్‌సోర్సింగ్ విధానం పేరుతో ప్రభుత్వమే అధికారికంగా మునిసిపల్ కార్పొరేషన్ కార్మికుల శ్రమ దోపిడికి పాల్పడుతుందని ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు పేర్కొన్నారు. శని వారం నగరపాలక సంస్థ వెహికల్ షెడ్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో డ్రైవర్లు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కేబినెట్ ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రస్తుతం అమలులో ఉన్న ఆప్కాస్ రద్దు చేయడం, ప్రైవేటు ఏజెన్సీలకు ఆప్కాస్ ఉద్యోగులను అప్పగించేందుకు తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం అందజేయాలన్నారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, నగర అధ్యక్షులు ఆర్.ఎం.సునీల్ కుమార్ మాట్లాడారు.కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నెల్లూరు నగర కార్యదర్శి ఎం అశోక్, లోకేష్, డ్రైవర్స్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు జై కుమార్,మనోజ్, నాయకులు శివ,షఫీ,రమేష్, నాగేశ్వరరావు, కామేశ్వరరావు ఉన్నారు.

ధర్నా చేస్తున్న కార్మికులు

మౌలిక వసతులు కల్పించాలి

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : మండలంలోని జడ్ ఉప్పలపాడులో మౌలిక వసతులు లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉమ్మడి ప్రకాశం జిల్లా తెలుగు యువత మాజీ అధ్యక్షులు సోమినేని రవీంద్ర పేర్కొన్నారు. శనివారం ఆయన ఎంపిడిఒ కె నరేంద్ర దేవ్‌తో కలిసి గ్రామానికి వచ్చి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రధానంగా గ్రామంలో సిసి రోడ్లకు డ్రెయినేజీ కాలువలు లేకపోవడంతో ఇళ్లలోని వాడుక నీరు రోడ్లపైకి వచ్చి దుర్గంధం వెదజల్లడంతో పాటు దోమలకు ఆవాస కేంద్రాలుగా మారుతున్నాయని రవీంద్ర ఎంపిడిఒ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలో ఎప్పుడో నిర్మించిన సిసి రోడ్లు గుంటలు పడి అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. వీధిలైట్ల సమస్య అధికంగా ఉందని, 167 బి జాతీయ రహదారి నుండి గ్రామంలోకి వచ్చే దారిలో వీధిలైట్లు లేకపోవడంతో రాత్రి సమయాలలో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. గ్రామంలోని పార్కుకి ప్రహరీ గోడను నిర్మించాలని, సమస్యలను స్థానిక ప్రజాప్రతినిధులకు విన్నవించినప్పటికీ పట్టించుకోలేదన్నారు. దీనిపై స్పందించిన ఎంపిడిఒ ప్రణాళికాబద్ధంగా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపిడిఒ నరేంద్ర దేవ్‌కు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది శ్రీనివాసరావు, పలువురు గ్రామస్తులు ఉన్నారు.

ఎంపిడిఒకు సమస్యలు వివరిస్తున్న సోమినేని రవీంద్ర

విద్యా సామగ్రి అందజేత

ప్రజాశక్తి- కందుకూరు :శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి ఆధ్వర్యంలో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు సహకారంతో పొన్నలూరు మండలం ముండ్లమూరివారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు జామెంట్రీ బాక్సు ,పెన్నులు అందజేశారు.ఈ సందర్భంగా ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవారత్న డాక్టర్ రవ్వా శ్రీనివాసులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రధానోపాధ్యాయులు శివరామకష్ణ, కేంద్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగి కొండపి విశ్వేశ్వరరావు, విశ్రాంత ఉపాధ్యాయులు బి గురవయ్య, చెరుకూరు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు ఇవే..

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణంలోని జనార్ధన కాలనీ వద్ద గల సబ్ స్టేషన్ దగ్గర 11 కె.వి ఉప్పు చెరువు ఫీడర్‌లో లైన్ వర్క్ కారణంగా శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు కందుకూరు టౌన్ అసిస్టెంట్ అంజనీర్ తెలిపారు. మగ్గాల మిల్లు ఏరియా ,ఉప్పు చెరువు, ఏకలవ్య నగర్ ,బందావనం, మాయాబజార్ ఏరియాలలో ని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్

చెత్తనుంచి సంపద తయారీపై శిక్షణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

చెత్త నుండి సంపద, ఘన వ్యర్థాల సమగ్ర నిర్వహణ కోసం మండలంలోని కరటంపాడు ఎస్‌డబ్ల్యూపిసి షెడ్ లో శనివారం ఒక్కరోజు శిక్షణను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్, కరటంపాడు సర్పంచ్ పి.రేవతిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహించడానికి అవగాహన కల్పించాలని ఉద్దేశంతోనే ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రీన్ అంబాసిడర్ ద్వారా ప్రతి ఇంటి వద్ద నుండి తడిచెత్త, పొడి చెత్తను విడివిడిగా సేకరించి ఎస్‌డబ్ల్యూపిసి షెడ్ లకు తరలించి వానపాముల ద్వారా వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని, దాని వల్ల గ్రామాల్లో వ్యర్థాలు తొలగించి గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఇఓపిఆర్‌డి వి.డేవిడ్, డైరెక్టర్ ఎం.కృష్ణ, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం : బోగోలు లోకల్ ట్రైనింగ్ సెంటర్ ఎదిటివిలేజ్ గృహాల నుండి చెత్తను సేకరించడం, తడి చెత్త, పొడి చెత్త వేరుచేయడం, నాడెప్ తొట్లలో కంపోస్టు తయారీ, వర్మీ కంపోస్టు తయారీ, పశువ్యర్థాల దహనవాటిక నిర్వహణతో పాటుగా గ్రీనరీ పెంచే విధానం గురించి డిఎఆర్‌సి ద్వారా డిఆర్‌పి శ్రీనివాసులురెడ్డి శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి షేక్.నయూమ్ తాజ్‌హసన్, పంచాయతీ కార్యదర్శి అబ్దుల్‌హమీద్, గ్రీన్ అంబాసిడర్, గ్రీన్‌గార్డ్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కంపచెట్లు తొలగింపుపై హర్షం

ప్రజాశక్తి-ఉదయగిరి

ఎంఎల్ఎ కాకర్ల సురేష్ ఆదేశాలతో మండల కన్వీనర్ సిహెచ్ బయన్న సారథ్యంలో మండల పరిధిలోని అప్పసముద్రం పంచాయతీ దేకురుపల్లి గ్రామ ప్రధాన రహదారి ఆర్ అండ్ బి రోడ్డు వరకు ఉన్న కత్తిముళ్ళ చెట్లు పిచ్చి మొక్కల తొలగింపుపై గ్రామస్తుల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం ఎంఎల్ఎ ఆదేశాల మేరకు గ్రామస్థుల కోరిక మేరకు రవాణాకు సౌకర్యంగా గ్రామస్తులకు చుట్టుపక్కల గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కత్తి ముళ్ళ చెట్లు ఏపుగా పెరిగిన వాటిని జెసిబితో తొలగించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, నాయకులు మాట్లాడుతూ రోడ్డు కుంచించుకుపోగా దానికి తోడు రాత్రివేళల్లో విషసర్పాలతో ప్రజలు భయభ్రాంతులకు గురై ప్రయాణాలు మానుకునేవారన్నారు. విషయం తెలుసుకున్న ఎంఎల్ఎ కాకర్ల సురేష్ మండల నాయకత్వానికి ఆదేశాలు ఇవ్వగా ఆదేశాలు అందుకున్న మండల కన్వీనర్ బయన్న తమ సొంత నిధులు వెచ్చించి రోడ్డుకు ఇరువైపులా ఉన్న జంగిల్‌ను తొలగించారని తెలిపారు. చెట్లను తొలగించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మండల నాయకత్వాన్ని కి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుండుబోయిన వెంకయ్య, మాజీ సర్పంచ్ తిరుమల వెంకటసుబ్బయ్య, చాతల శివయ్య, యూత్ నాయకులు చింతనబోయిన శివకృష్ణ, గుండుబోయిన విష్ణు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనలతో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు మార్చి 1వ తేదీ ఉదయం తెల్లవారుజాము నుండి సచివాలయం సిబ్బంది తో కలిసి టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి పెన్షన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి పెన్షన్ల పంపిణీ చేశారు. సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలో ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పింఛన్‌లను సచివాలయ సిబ్బందితో కలసి కూటమి నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. మండలంలో 6115మంది పింఛన్ దారులుండగా 5558మందికి పంపిణీ చేసి 95శాతం పూర్తి చేసినట్లు ఎంపిడిఒ నాగేశ్వర ప్రసాద్ తెలియజేశారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : ఇచ్చిన హామీలు నెరవేర్చే ప్రభుత్వం ఇది అని ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం మానేస్తే మంచిదని విరువూరు టిడిపి నాయకులు మాలెం హజరత్ రెడ్డి అన్నారు. మండలంలోని విరువూరులో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 7 గంటల నుంచి పింఛన్ల పంపిణీ చేస్తూ లబ్ధిదారులు స్పందన తెలుసుకున్నారు. సూపర్ సిక్స్ పథకాలలో మరో మూడు కీలక హామీలు నెరవేరుస్తారని, దానిపై ఇప్పటికే ముఖ్యమంత్రి స్పష్టతని ఇచ్చారని ఎంఎల్ఎ కాకర్ల సురేష్, టిడిపి మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు పేర్కొన్నారన్నారు. సచివాలయ సిబ్బంది ఇతిహాస్ బేగం, మల్లికార్జునరావు, కైరున్ బి పాల్గొన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శన

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం పాతూరు శ్రీ దుర్గా - భ్రమరాంబా సమేత మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీ శివగామినీ సమేతా ఆనంద నటరాజ స్వామి వారి సాంస్కృతిక సేవాసంఘం వారు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో శివాలయం ప్రధాన అర్చకులు శశిధర్ గురుకుల్ సహకారంతో శుక్రవారం రాత్రి కావలి పట్టణానికి చెందిన సంయుక్త నృత్య కళా నిలయం నాట్య గురువు గంగపట్నం లిఖిత, వారి శిష్యులు నృత్య ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో ప్రత్యేకంగా ప్రదర్శించిన శ్రీ శివపార్వతుల కళ్యాణం నృత్య రూపకంలి ప్రదర్శన చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం నృత్య ప్రదర్శన చేసిన పిల్లలకు ప్రధాన అర్చకులు శశిధర్ బహుమతులు అందజేశారు.

విద్యాభివృద్ధికి సహకారం అందిస్తాం..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

గ్రామీణ ప్రాంతాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించే విద్యార్థులకు, పాఠశాల అభ్యున్నతికి తమ సాంబశివ ఛారిటబుల్ ట్రస్టు తరపున సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని సాంబశివ ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ కంచి పరమేశ్వరరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని వెన్నవాడ ఉన్నత పాఠశాల వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి విద్యార్థులను, వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులు రవికుమార్ జీవనిలను అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం కంచి పరమేశ్వరరెడ్డిని శాలువాలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

పరీక్షసామగ్రి అందజేత

ప్రజాశక్తి-కావలి

లైఫ్‌లైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాయిపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వతరగతి చదువుతున్న విద్యార్థులకు అట్టలు, ఇతర పరీక్షసామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ప్రదానోపాధ్యాయులు బాల కృష్ణయ్య మాట్లాడుతూ రామమూర్తి సాయిపేట పంచాయతీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి, ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. వారి కుమారులు లైఫ్ లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నవీన్, సాయిపేట సాగునీటి సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ ప్రతి సంవత్సరం విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేస్తున్నారన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సంఘసంస్కర్త గంటా అరుణ మాట్లాడుతూ పరీక్షలు బాగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తే పాటశాలకు, గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు వస్తుందని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. కార్యక్రమంలో గంటా లింగయ్య సతీమణి అనసూయమ్మ, సాయిపేట పంచాయతీ అభివృద్ధి వేదికగంటా శ్రీను, ఉపాధ్యాయులు, విద్యార్థులు, లైఫ్‌లైన్ ఫౌండేషన్ సభ్యులు నాయబ్, ముఖేష్ పాల్గొన్నారు.

వెనుకబడిన ప్రాంతాలకు తీవ్ర అన్యాయం

ప్రజాశక్తి-ఉదయగిరి

కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వెనకబడిన ప్రాంతాల సాగు, తాగునీటి ప్రాజెక్టులకు కేటాయింపుల్లో తీవ్రమైన అన్యాయం చేసిందని ఎపి వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మాదాల శ్యాంప్రసాద్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక కోటి హాస్పిటల్ ఆవరణంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. అనేక దశాబ్దాలుగా ప్రారంభమైన వెలుగొండ గాలేరు నగరి హంద్రీనీవా వెలుగొండ ప్రాజెక్టులు మెట్ట ప్రాంతాలకు సంబంధించిన ప్రాజెక్టులు పూర్తిగా అవసరమైన నిధులు కేటాయించకపోవడం వెనకబడిన ప్రాంతాలపై ప్రభుత్వ వైఖరి ఏమిటన్నది తెలియజేస్తుందన్నారు. నేటికీ వ్యవసాయంపైనే ఆధారపడిన 60శాతం మంది ప్రజల ప్రయోజనాలకు తిలోదకాలు ఇవ్వడంగా పేర్కొన్నారు. మెట్ట ప్రాంతంలో ఉన్న మేధావులు ప్రజాసంఘాలు రైతు సంఘాలు ప్రభుత్వాన్ని అనేక పర్యాయాలు డిమాండ్ చేసిన విధంగా సాగునీటి ప్రాజెక్టులకు రాష్ట్ర బడ్జెట్లో కనీసం 10శాతం నిధులు కేటాయించి రాబోయే మూడు నాలుగు సంవత్సరాలలో పూర్తి చేయాలని కోరిన కోరికను

మాట్లాడుతున్న నాయకులు

పెడచెవిన పెట్టడం అప్రజాస్వామికమని తెలిపారు. విభజన చట్టం ప్రకారం పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది అయినా కానీ, రాష్ట్ర ప్రభుత్వం దానిని తలకెత్తుకుని దానికి బడ్జెట్ నిధులను కేటాయించడం అనేది మసిపూసి మారేడు కాయ చేయడమేనని పేర్కొన్నారు. ఇప్పుడు వ్యవసాయ రంగానికి కేటాయించిన నిధులు గతంలో పాత పనులు చేసిన కాంట్రాక్టర్లకు ఇవ్వడానికే సరిపోతాయన్నారు. ముఖ్యంగా ఉదయగిరి, కనిగిరి, పొదిలి, దర్శి, మార్కాపురం మొదలైన ప్రాంతాలు అనాదిగా నిర్లక్ష్యానికి నిరాదరణకు గురై ఇక్కడ ప్రజలు వ్యవసాయం లేక పొట్ట చేత పట్టుకుని వలసలు వెళ్లి బతికే పరిస్థితి ఉందని ఇప్పటికీ ఈ బడ్జెట్లో వెలుగొండ ప్రాజెక్టుకు కనీస నిధులను విడుదల చేయకుండా ఈ ప్రాంత ప్రజలను తీవ్రమైన ద్రోహం చేశారని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని వ్యవసాయ రంగానికి సాగునీటి ప్రాజెక్టులకు వెలుగొండ ప్రాజెక్టు సోమశిల హైలెవెల్ కెనాల్‌కు కనీస నిధులను కేటాయించి బడ్జెట్లో అవసరమైన సవరణలు చేసి ఈ ప్రాజెక్టు మెట్ట ప్రాంతాల్లో ఉన్న వెలుగొండ ప్రాజెక్టు సోమశిల హైలెవెల్ కెనాల్‌కు తక్షణమే నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎపి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక పెద్దఎత్తున కలిసి వచ్చే వారందరిని కలుపుకొని ఆందోళన చేపట్టాల్సి వస్తుందని డాక్టర్ మాదాల శ్యాంప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు దస్తగిరి అహ్మద్, గాజులపల్లి రామిరెడ్డి, రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర కార్యదర్శి పి.వి.రమణయ్య, సామాజిక విశ్లేషకులు బసిరెడ్డి మాలకొండయ్య, రైతు పోరాట వేదిక నాయకులు ఆదినారాయణ, చిరంజీవి, రాఘవ, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రంలో జెసి తనిఖీ

ప్రజాశక్తి-సంగం

రికార్డులను పరిశీలిస్తున్న జెసి కార్తీక్

సంగం సొసైటీలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో శనివారం జాయింట్ కలెక్టర్ కార్తీక్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలులో ఉన్న పలు సమస్యల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. పలువురు రైతులతో మాట్లాడారు. జిల్లాలో 298 ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైస్ మిల్లులు ట్యాగ్ చేశామన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ సోమ్లా నాయక్, అగ్రికల్చర్ అధికారులు, సివిల్ సప్లైస్ అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అనంతరం సంగం సొసైటీలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి పరిశీలించారు. ధాన్యం కొనుగోలులో వస్తున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సివిల్‌సప్లైస్, అగ్రికల్చర్ అధికారులు పాల్గొన్నారు.

వర్మీ కంపోస్టు తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

ప్రణాళికలు ఏర్పాటు

ప్రజాశక్తి-మర్రిపాడు

కృషి విజ్ఞాన కేంద్రంలో 2024-25 సంవత్సరంలో చేసిన కార్యక్రమాల గురించి, 2025-26 సంవత్సరంలో చేయబోయే కార్యక్రమాల ప్రణాళిక ఏర్పాటు కోసం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, సహ పరిశోధనా సంచాలకులు డాక్టర్ వి.సుమతి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ జి.శివ నారాయణ వ్యవసాయ విస్తరణ సంచాలకులు, ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, గుంటూరు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముందుగా అధికారులు, రైతులు, కృషి విజ్ఞాన కేంద్రంలోని ప్రదర్శనా క్షేత్రాలను సందర్శించారు. తర్వాత కృషి విజ్ఞాన కేంద్రం, నెల్లూరు సమన్వయకర్త డాక్టర్ జి.లలిత శివ జ్యోతి 2024-25 సంవత్సరంలో చేపట్టిన వివిధ కార్యక్రమాలను వివరించారు. తరువాత శాస్త్రవేత్తలు వ్యవసాయంలో పంటల రకాలు, ఎరువుల యాజమాన్యం, కలుపు యాజమాన్యం, చీడ పీడల సమస్యలు, చేపల పెంపకంలో మెళకువలు మొదలగు అంశాలపై చేసిన, చేయబోయే క్షేత్ర స్థాయి పరిశీలనలు, ప్రథమశ్రేణి ప్రదర్శనా క్షేత్రాల గురించి వివరించారు. ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అధికారులు, శాస్త్రవేత్తలు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులతో వ్యవసాయం, అనుబంధ రంగాలలో ప్రస్తుత సమస్యల గురించి చర్చించారు. కార్యక్రమంలో బి.శ్రీనివాసులు, పిడి, ఎపిఎంపి, ఎం.నాగేశ్వర రావు, జె.డి.ఫిషరీస్, ఎన్.సత్య నారాయణ, డిఎస్‌ఒ వ్యవసాయ పరిశోధన స్థానం, తిరుపతి శాస్త్రవేత్తలు డాక్టర్ కె.వి.నాగ మాధురి, డాక్టర్ కె.మోహన్, వ్యవసాయ పరిశోధన స్థానం, నెల్లూరు శాస్త్రవేత్తలు, యు.వినీతా, డాక్టర్ సి.హెచ్. శ్రీలక్ష్మీ, వ్యవసాయ పరిశోధన స్థానం, శాస్త్రవేత్త, డాక్టర్ ఏ.ప్రసన్న రాజేష్, వ్యవసాయ పరిశోధన స్థానం, శాస్త్రవేత్త, డాక్టర్ ఏం.శ్రీనివాస రెడ్డి, ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్, జి.శివనారాయణ పాల్గొన్నారు. కార్యక్రమంలో అభ్యుదయ రైతులు యు.సుందర రామయ్య, డి.బాబు రావు, పి.రామ్మోహన్ రెడ్డి, ఏ.వెంకట రమణయ్య నాయుడు, జి. కాంతరెడ్డి పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీల్లో మనోజస్వంత్ ప్రతిభ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలోని ప్రగతి ఇంగ్లీషు మీడియం పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కందుకూరి మనో జస్వంత్ నెట్‌బాల్ జాతీయ స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. హర్యానాలో జరిగిన జాతీయస్థాయి 37వ జూనియర్ ట్రెడిషనల్ నెట్‌బాల్ ఛాంపియన్ షిప్‌లో మంచిప్రతిభ కనబరిచి రాష్ట్రానికి, జిల్లాకు మంచిపేరు తీసుకొచ్చారు. ప్రగతి పాఠశాల విద్యార్థులు స్పోర్ట్స్‌లో, గేమ్స్‌లో కూడా రాణిస్తున్నారని పాఠశాల కరెస్పాండెంట్ రామమోహన్ రెడ్డి, డైరెక్టర్ అమరావతి సంతోషాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థి మనో జస్వంత్‌ను ఉపాధ్యాయులు అభినందించారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-కావలి

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. శనివారం గౌరవరం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డిని అధికారులు, గ్రామ టిడిపి నాయకులు, రైతులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అధికారులు, రైతులు, గ్రామస్తులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో రైతులకు సరైన గిట్టుబాటు ధర కల్పించకుండా రైతులను నట్టేటముంచిందన్నారు. టిడిపి ప్రభుత్వం రైతులను ఆదు కోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్ఎ కోరారు. కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర లభిస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చూడాలన్నారు. కావలి నియోజకవర్గంలో ప్రభుత్వం

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ క్రిష్ణారెడ్డి

ద్వారా ధాన్యం కొనుగోలు విజయవంతంగా పూర్తి చేస్తామన్నారు. కావలి టిడిపి కార్యాలయంలో రైతులకు ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏ అవసరం వచ్చిన ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కావలి నియోజకవర్గంలో గ్రామాలవారీగా రైతులకు అందుబాటులో ఉండేలా ధాన్యం కొనుగోలు కేంద్రాలు పని చేస్తాయని తెలిపారు. అనంతరం ప్రతినెలా పంపిణీ చేస్తున్న ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు ఎంఎల్ఎ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ, వ్యవసాయ అధికారులు, గ్రామ టిడిపి నాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

నాటుసారా రహిత 'ఎపి'కి కృషి

ప్రజాశక్తి-బిట్రగుంట

రాష్ట్ర ప్రభుత్వం నాటుసారా రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకు ప్రవేశపెట్టిన నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ నెల్లూరు టి.శ్రీనివాసరావు, డిస్టిక్ రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి నెల్లూరు ఏ శ్రీనివాసులు నాయుడు, ఎస్ శ్రీనివాసులు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కావలి వారి ఆధ్వర్యంలో కప్పరాల తిప్ప గ్రామంలో శనివారం క్రిస్టియన్ చర్చి సభ్యులు ఆకుల డేవిడ్ పాల్, మేకల సాల్మన్ రాజు, సమక్షంలో చర్చి సెంటర్ వద్ద అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామస్తులతో నాటుసారా వంటి మత్తు పదార్థాలు తయారు చేయడం, రవాణా చేయుట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ చట్టప్రకారం నేరమని వివరించారు. సదస్సులో జె.రమేష్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ నెల్లూరు, ఎన్ఫోర్స్మెంట్ వింగ్ సిఐ వై వెంకటేశ్వర్లు, ఈ ఎస్ టి ఎఫ్ సిఐ శ్రీనివాసరావు, కావలి, ఎస్.శ్రీనివాసులు, సిఐ బుచ్చిరెడ్డిపాలెం, కె.పి.కిషోర్, వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌తో పేదల ఆశలపై నీళ్లు..

- సిపిఎం విమర్శ

ప్రజాశక్తి-కావలి

కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో పేదల ఆశలపై నీళ్లు చల్లినట్టు ఉందని సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య పేర్కొన్నారు. ఎన్నికలప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 20లక్షల ఉద్యోగాలు, నెలకు రూ.3వేల నిరుద్యోగ భృతి, 19 నుండి 59 యేళ్ల మహిళలకు రూ.1500, ఖాళీ పోస్టుల భర్తీ, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లకు, మున్సిపల్ కార్మికులకు ఈ బడ్జెట్లో నిరాశే మిగిలిందన్నారు. కనీస వేతనాలు, కార్మికులను పర్మినెంట్ చేయడం మాటే లేదన్నారు. కూలీ పనులు చేసుకుని బతికే వారికి సంతృప్తి పరచలేని బడ్జెట్ అన్నారు. అదేవిధంగా అధిక ధరల నియంత్రణ మాటే లేదన్నారు. రైతులకు, కౌలు రైతులకు, ఉపాధి కూలీలకు ఈ బడ్జెట్ సంతృప్తికరమైనది కాదన్నారు. రూ.80వేల కోట్ల అప్పు చూపించిన ప్రభుత్వం ఇది ప్రజలపై భారాలు మోపే ఉద్దేశంగా ఉందని విమర్శించారు.

'ఉపాధి' పనులు పరిశీలన

ప్రజాశక్తి-వింజమూరు

వింజమూరు గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శనివారం పరిశీలించారు. స్వయంగా కూలీల హాజరును పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పేదల కోసం ప్రభుత్వం చేపట్టిన ఉపాధి హామీ పథకాన్ని అందరూ వినియోగించుకోవాలని, నిర్ధారిత కొలతల మేరకు పని చేసి గరిష్ఠ వేతనం రూ.300 పొందేలా పని చేయాలని సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని పని ప్రదేశంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్స్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి-మర్రిపాడు

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. పరీక్షలు రాసే విద్యార్థులకు అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తెలిపారు. 9గంటలకు పరీక్షలు ప్రారంభం కావడంతో విద్యార్థులు 8గంటలకే పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. మొదటి రోజు 248మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 11మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మొదటి పరీక్ష కావడంతో విద్యార్థుల వెంట వారి తల్లిదండ్రులు వచ్చారు. పరీక్ష కేంద్రాలవద్ద ఎటువంటి ఆవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

పలుచోట్ల సంస్మరణ సభలు

కావలిలో...

ప్రజాశక్తి-కావలి

పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మార్చి 1న మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబుజగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఎం.ఆర్.పి.ఎస్. సీనియర్ నాయకులు చేవూరు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎం.ఇ.ఎఫ్. జాతీయ ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు మాదిగ పాల్గొని అమర వీరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎం.ఎస్.పి. నియోజకవర్గ అధ్యక్షులు అక్కలగుంట ఏసు మాదిగ, ఎం.ఎస్.పి. జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు గారా జానకి, కావలి నియోజకవర్గం ఉపాధ్యక్షులు కత్తి శివయ్య మాదిగ, ఎంఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు గౌడ పేరు కొండయ్య మాదిగ, ఎం.ఆర్.పి.ఎస్ పట్టణ అధ్యక్షులు మంద మహేష్ మాదిగ, పోట్లూరు శ్రీనివాసులు మాదిగ, చేవూరు విక్టర్ బాబు మాదిగ, శ్రీహరి, చేవూరు తిరుమలరావు, మనోజ్, యోహాన్, రవి చేవూరు, శివ, రాపూరు సుధీర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని మైపాడు గ్రామంలో మాదిగ అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్‌పి జాతీయ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగ విచ్చేశారు. ఈ సందర్భంగా అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్‌సి వర్గీకరణ సాధన కోసం జరిగిన ఉద్యమంలో మాదిగ జాతి భవిష్యత్తు కోసం అసువులు బాసిన మాదిగ అమరవీరులను మాదిగ జాతి ఎప్పుడు మర్చిపోదని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంఇఎఫ్ నాయకులు కొమరిక వెంకట రమణ, మొండెం రాజేష్, కొమరిక పరమేష్, బర్రి ప్రసాదు, మావిల్ల వెంకటేశ్వర్లు పరుసు నాగరాజు, కోమరిక శేషయ్య, కోమరిక సుధాకర్, ఇండ్ల వేమయ్య, మొండెం శ్రీనయ్య, గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వింజమూరు : స్థానిక బంగ్లా సెంటర్‌లో ఎంఎస్‌పి మండల ఇన్‌ఛార్జి గోచిపాతల ఆనంద్ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల సంస్మరణ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ పోల్గొని ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ముందుగా పూలమాలలు వేసి, అనంతరం మాదిగ అమరవీరుల చిత్రపటానికి ఘనంగా నివాళిలు అర్పించారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ, మంద సుజాత మాదిగ మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు మొలబంటి సుధాకర్ మాదిగ, ఎంఎస్‌పి, ఎంఆర్‌పిస్ నాయకులు గొల్లపల్లి చినపెంచలయ్య మాదిగ, పందిటి రాజేంద్ర మాదిగ, అమ్మనబ్రోలు నాగేష్ మాదిగ, అంకి పెద్దయ్య మాదిగ, చెంచల రాకేష్ మాదిగ, మాతంగి పెంచలయ్య మాదిగ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొండాపురం : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు సమస్మరణ దినోత్సవ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ నాయకులు, కార్యకర్తలు నివాళు లర్పించారు. మండలంలోని సాయిపేటలో ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకుడు మంద నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సమస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మండలం లోని నలమూలం నుంచి వచ్చిన ఎంఆర్ పిఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు కందికట్టు కిషోర్ మాదిగ, కొడవటికంటి అంథోనీ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శులు నలగట్ల ఆశీర్వాదం, గుంటగని రాజేష్ మాదిగ, పుండ్ల సురేష్ మాదిగ, తాడిర్తి రమేష్ మాదిగ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దగదర్తి : మాదిగ అమర వీరులకు సంస్మరణ దినోత్సవంలో ఎంఆర్‌పిఎస్ మండల నాయకులు అంబేద్కర్ మాదిగ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ఎం.ఎస్.పి రాష్ట్ర నాయకులు కోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ, సీనియర్ నాయకులు కావలి శ్రీనివాసులు మాదిగ హాజరయ్యారు. కార్యక్రమంలో కాకులూరి వెంకటేష్ సోము వెంకటరమణయ్య, కుడుముల జనార్దన్, కాకులూరి రాజ్ కుమార్, జి.సురేష్, మంద వినయ్ కుమార్, చేవూరి డేవిడ్, కొత్త మోషే, తదితరులు పాల్గొన్నారు.

నాడీ వ్యవస్థపై అవగాహన

ప్రజాశక్తి-బిటగుంట

రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నాడీ వ్యవస్థపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లూరులోని ప్రముఖ హాస్పిటల్ అయినా అపోలో హాస్పిటల్‌లో ప్రముఖ న్యూరాలజిస్టుగా, ప్రొఫెసర్‌గా పని చేస్తున్న డాక్టర్ బిందు మీనన్ విచ్చేసి విద్యార్థులకు అవగాహన కలిగించారు. కార్యక్రమంలో కళాశాల ఎఒ ఆర్ వి రమణారెడ్డి, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, అపోలో హాస్పిటల్ కావలి జోన్ పిఆర్‌ఒ మాధవ, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల్లో టెన్షన్.. టెన్షన్..

ప్రజాశక్తి-నెల్లూరు

వీక్షణం

విద్యా సంవత్సరం చివర దశకు చేరుకోవడంతో పరీక్షల సమయం దగ్గర పడటంతో ఒక్కసారిగా వాతావరణం మారిపోయి విద్యార్థుల్లో ఎగ్జామినేషన్ ఫీవర్ మొదలైంది. మార్చి ఒకటవ తేది నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే ఇంటర్ ప్రాక్టికల్స్‌కు సంబంధించిన తతంగం పూర్తియింది. ఇదిలా ఉంటే మార్చి 17వ తేదీ నుంచి పదో తరగతి పరీక్షలు పక్కాగా నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ఈ పరీక్షల ఫలితాలు విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసానికి మార్గాన్ని నిర్దేశించనున్నడంతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో సైతం ఓ రకమైన వత్తిడికి గురౌతుంటారు. ఇటీవల రాష్ట్ర మంత్రి వర్గం నిర్వహించిన సమావేశంలో ఆప్కాస్ విధానం ఎత్తి వేసి ఇప్పటి వరకు ఈ విధానంలో పనిచేస్తున్న వారిని ప్రయివేట్ ఏజెన్సీలకు అప్పగించాలని తీర్మానించారు. ఈ తీర్మానాన్ని మున్సిపల్ కార్మికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. గతంలో కార్పొరేషన్‌లో, ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రయివేట్ ఏజెన్సీల పర్యవేక్షణలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న సమయంలో వేతనాలు సక్రమంగా అందజేయక పోవడం, వేధింపులకు గురిచేస్తుంటంతో దశల వారీ పోరాటాలు చేసి ఆప్కాస్ విధానంలో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులను, ఉద్యోగులను బదిలీ చేస్తూ అప్పటి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల కార్మికులకు, ఉద్యోగులకు గతంలో కంటే కొద్దిగా మేలు జరిగిందని, (వేతనాలు సకాలంలో అందజేయడం) కార్మికులు ఉద్యోగులు భావించారు. అటువంటి తరుణంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం తిరిగి మరలా ఆప్కాస్ విధానం రద్దు చేసి ప్రయివేట్ ఏజెన్సీలకు అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్ణయం తీసుకోవడం కార్మిక, ఉద్యోగ వర్గాల్లో ఆందోళన కలిగిస్తుంది. ఎన్నికల సమయంలో చేసిన హామీల మేరకు ఆప్కాస్ విధానంలో పనిచేస్తున్న కార్మికుల విధులకు భద్రత కల్పించే విధంగా పర్మినెంట్ చేయకుండా ఇటువంటి విధానాలు అమలు చేయాలని నిర్ణయం తీసుకోవడం దారుణమంటూ ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో దశల వారీ ఉద్యమాలు, పోరాటాలు చేసేందుకు కార్మిక, ఉద్యోగ వర్గాలకు చెందిన యూనియన్లు శ్రీకారం చుట్టారు. రైతులు ఆరుగాలాలపాటు కష్టపడి వ్యవసాయం చేసి పండించిన పంటకు కనీస మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించాలని, రైతుల నుంచి ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, అందుకు సరిపడా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ధాన్యం కొనుగోలు సమయంలో అవసరమైన గోతాలు, రవాణా ఛార్జీలు ప్రభుత్వమే భరించాలని, బోనస్‌గా రూ.500 ప్రకటించాలంటూ రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు ఆందోళన కార్యక్రమం నిర్వహించాయి. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రకటించిన బడ్జెట్ కార్పొరేట్లకు ఆదాయం చేకూరే విధంగా ఉందంటూ వామపక్ష పార్టీలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన సదస్సులు, వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్రబడ్జెట్‌లో నిధులు కేటాయించాలని నిర్వహించిన సదస్సులు విజయవంతమయ్యాయి.

ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

బాధితులకు ఆర్థికసాయం

ప్రజాశక్తి-కావలి

వడ్డీపాలెంలో ఇటీవల అగ్నికి అహుతి అయిన పూరిల్లు బాధితులకు మాజీ ఎం.ఎల్.ఎ. రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, వైసిపి నాయకులు కలిసి రూ.35వేలు వితరణగా అందజేశారు. రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి తనవంతుగా బాధిత కుటుంబానికి రూ.25వేల ఆర్థికసాయం అందజేశారు. బాధిత కుటుంబాన్ని ఫోన్లో మాట్లాడి పరామర్శించారు. కావలి పట్టణంలోని వడ్డిపాళెం కనకదుర్గ ఆలయం వద్ద 30, 32వ వార్డుల్లో షార్ట్ సర్క్యూట్‌తో గ్యాస్ సిలిండర్ పేలి అగ్ని ప్రమాదానికి గురై దగ్ధమైన పూరింటి బాధితులకు శనివారం ఆర్థికసాయం అందజేశారు. ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు కనమర్లపూడి నారాయణ, పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డిలు చెరో రూ.5వేల చొప్పు ఆర్థికసాయం అందజేశారు.

పాస్‌పోర్ట్ పోయినది

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు నగరంలోని మూలాపేటకు చెందిన కోకుల్ల దీపలత, అను నాకు చెందిన ఒరిజినల్ పాస్‌పోర్టు నెంబర్ X6703127 ఇల్లు మారుతున్న సందర్భంలో మార్గం మధ్యలో పోయినవి. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

ఇట్లు
కోకుల్ల దీపలత
రొట్టెల వీధి, మూలాపేట, నెల్లూరు.
సెల్‌నెం : 9398405272

డాక్యుమెంట్ పోయినది

నెల్లూరు నగరం, పొదలకూరు రోడ్డు వాస్తవ్యులు **దవనం శ్రీనివాసులు** పేరిటికి **తే 15.11.1972 దిన** కోవూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ నందు దస్తావేజు **నెంబర్ 852/1972 గా** రిజిస్టర్ కాబడిన ఒరిజినల్ విక్రయ పత్రం నా వద్ద నుండి మా పుట్టినిల్లు కోవూరుకు **తే 16.02.2025 దిన** తీసుకువస్తుండగా పోయినవి. కావున సదరు పత్రము ఎవరికైనా దొరికిన, ఆచూకీ తెలిసిన ఈ క్రింది చిరునామాకు తెలియ పరచవలసినదిగా కోరుతున్నాం.

ఇట్లు
దవనం శారదాంబ
D/O లేట్ శ్రీనివాసులు,
ఫ్లాట్ నెంబర్.202, 2ఫ్లోర్, సెవెన్ హిల్స్ అపార్ట్మెంట్,
విజయలక్ష్మీ నగర్, నెల్లూరు.

కమనీయం" కోనేటిరాయుని కళ్యాణం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం:స్థానిక రామకృష్ణ నగర్ లోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో వారం రోజులుగా దేవస్థాన నవమ వార్షిక బ్రహ్మోత్స వాలు వైభవంగా జరుగుతున్నాయి . ఈ ఉత్స వాలలో భాగంగా శనివారం స్వామి అమ్మ వార్ల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. స్వామివార్ల కళ్యాణానికి కార్యక్రమానికి ఉదయ కర్తలుగా జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా లక్ష్మి సుబ్రహ్మణ్యం నాయుడు దంపతులు వ్యవహరించారు.

పరీక్ష హాల్‌లోకి వెళుతున్న దృశ్యం

ఇంటర్ పరీక్షల ప్రారంభం

ప్రజాశక్తి-కలిగిరి :మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు కోలాహలంగా ప్రారంభమయ్యాయి. నేడు జరిగిన పరీక్షల్లో విద్యార్థులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా మొదటి పరీక్ష దిగ్గజంగా పూర్తయిందని పరీక్ష కేంద్రంలో ఛీఫ్ సూపరింటెండెంట్ మాట్లాడుతూ నేడు జరిగిన ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు పరీక్షకు మొత్తం 139 మంది విద్యార్థులకు గాను 133 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను సమకూ ర్చామని ఎటువంటి అసౌకర్యాలు జరగకుండా పూర్తి చేశామని తెలియజేశారు. అదేవిధంగా సోమవారం నుంచి ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్షలు ప్రారంభ మవుతాయని ఆ పరీక్షలకు గాను అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఆ పరీక్షలు ఇలాగే జరగాలని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శీను తెలియజేశారు.

ప్రజాశక్తి-కోవూరు

మండలంలోని రెండు ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల్లో శనివారం ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. మొత్తం పరీక్షకు 430 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా.. 420 మంది విద్యార్థులు హాజరై 10 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని పరీక్షా నిర్వాహకులు తెలిపారు. శనివారం ఉదయమే పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు వచ్చి నోటీస్ బోర్డులో తమ నెంబర్ ఏ కేంద్రంలో ఉందో చూసుకునేందుకు ఆరాటపడ్డారు. ఈ కేంద్రం పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ట్రైనీ డిఎస్‌పి శివప్రియ, ఎస్ఐ రంగనాథ్ గౌడ్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు చేపట్టారు.

మానవత్వం చాటుకున్న ఆటో డ్రైవర్ కుమార్

ప్రజాశక్తి-కోవూరు :వాస్తవంగా ఆటోలో ఎవరైనా వస్తువులు మర్చిపోతే వాటిని తిరిగి సంబంధిత ప్యాసింజర్‌కు అప్పజెప్పడం అనేది ఎప్పుడో ఒకప్పుడు చూస్తామే తప్ప వాస్తవంగా అది ఎప్పటికీ జరగదు. కానీ అటువంటి సంఘటన కోవూరులో శనివారం చోటు చేసుకుంది. కోవూరు లోని సాయి బాబా గుడి సమీపంలో ఆటో డ్రైవర్‌గా ఉం టున్న కుమార్ శనివారం ఉదయం తన ఆటోలో బుచ్చిరెడ్డి పాళెంకు చెందిన సాయి చంద్ హైదరాబాద్ నుంచి బస్సులో దిగి సాలు చింతల్ సెంటర్ దగ్గరకు వెళ్లేందుకు కుమార్ ఆటోలో ఎక్కాడు. తీరా అతను సెంటర్లో దిగిన తర్వాత తన లగేజ్ బ్యాగ్‌ను మరిచిపోయి వెళ్లిపోయాడు. దీంతో కుమార్ నిజాయతీగా ఆ బ్యాగ్ ను తీసుకువచ్చి కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్ కు అందజేశాడు. ఆ లగేజ్ బ్యాగ్ లో ఇంటికి సంబంధిం చిన విలువైన డాక్యుమెంట్స్, విలువైన వాచీలు, వెండి వస్తువులు ఉండడం గమనార్హం. ఈ మేరకు సాయి చందును పిలిచి బ్యాగ్‌ను అంద జేశారు. ఆటో డ్రైవర్‌ను ఎస్ఐ అభినందించారు.

ఇష్టపడి చదివితే ఫలితాలు మీ వెంటే..

ప్రజాశక్తి-కోవూరు

పదవ తరగతి అనేది విద్యార్థి జీవితానికి పునాది వంటిదని, ఈ దశలోనే విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఫలితాలు మీ వెంట ఉంటాయని మండల పరిషత్". అధ్యక్షురాలు టి. పార్వతి తెలిపారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో శనివారం ఈ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 225 మంది పదవ తరగతి విద్యార్థినులకు తన సొంత నిధులు 25 వేలు వెచ్చించి పరీక్షకు సంబంధించిన మెటీరియల్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ శాఖలో ఉన్నత స్థానంలో ఉన్న అధికారులందరూ గతంలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారే అని, అటువంటి వారిని ఆదర్శంగా తీసుకుని ఒక లక్ష్యాన్ని ఎంచుకుని తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా దానిని సాధించే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఎంపీడీఓ శ్రీహరిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోనే కాకుండా జిల్లాలోనే ఈ పాఠశాలకు మంచి గుర్తింపు ఉందని, దానిని నిలబెట్టేలా విద్యార్థులు నూరుశాతం ఫలితాలు సాధించాలన్నారు. పచ్చిపాల రామనాథమ్మ ఎడ్యుకేషనల్ అకాడమి నిర్వాహకులు ఈ పాఠశాల విద్యార్థులు 590 మార్కులు సాధిస్తే ఎంతమందికైనా ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ఇస్తానని ప్రకటించారని, దానిని సాధించాలనే తపన ప్రతి విద్యార్థిలో ఉండాలన్నారు. ఎంపీపీ టి. పార్వతి ఈ పాఠశాల విద్యార్థినుల పట్ల ఉన్న ప్రత్యేక అభిమానంతో గత రెండు సంవత్సరాలుగో పరీక్షా మెటీరియల్స్ అందజేస్తున్నారని, దాత ఇచ్చిన ఈ సౌకర్యాలకు ప్రతి ఉపకారం చేయాల్సిన బాధ్యతపై ప్రతి విద్యార్థిపై ఉందన్నారు. ఉన్న ఈ కొద్ది రోజులు వేరే విషయాల జోలికి వెళ్లకుండా కేవలం ఉపాధ్యాయులు చెప్పే విషయాలను ఆకళింపు చేసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు ఝాన్సీ రాణి, గీతామాధురి, పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులకు పరీక్షా మెటీరియల్స్ పంపిణీ చేశారు.

పరీక్షా సామగ్రి అందజేస్తున్న దృశ్యం

రాష్ట్ర బడ్జెట్‌లో చేనేతకు అన్యాయం..

ప్రజాశక్తి-నెల్లూరు

ఫిబ్రవరి 28వ తేదీన జరిగిన రాష్ట్ర బడ్జెట్లో చేనేతకు తీవ్రమైన అన్యాయం జరిగిందని ఎపి చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పముజుల హరి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత పరిశ్రమపై లక్షలాదిమంది ఆధారపడి జీవిస్తున్నారన్నారు. దాదాపుగా లక్ష మగ్గాలు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నాయన్నారు. చేనేతపై ఐదు లక్షల మంది కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని తెలిపారు. దేశంలోనే వ్యవసాయం తర్వాత అతి పెద్దదైన చేనేత రంగం ఒకటి అని చెబుతుంటారని తెలిపారు. ఎక్కువమందికి ఉపాధి చూపించే పరిశ్రమగా చేనేత ఒకటి అని అన్నారు.బడా పరిశ్రమ దారులకు పరిశ్రమలు పెట్టుకునేందుకు రూ.1000 కోట్ల నుండి పదివేల కోట్లు వరకు ఉపాధి కల్పిస్తారని పేరుతో వారికి వేల ఎకరాలు నీటి సౌకర్యం కల్పించి వేలకోట్ల రూపాయలు రాయితీలు కల్పిస్తారని తెలిపారు. లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్న చేనేత పరిశ్రమకు 138 కోట్ల రూపాయలు బడ్జెట్లో కేటాయించడం దారుణమైన పరిస్థితి నెలకొందన్నారు.ఈ విధంగా చేనేత కార్మికుల పట్ల చిన్నచూపు చూడడం దారుణంగా ఉందన్నారు. ఇందులో త్రిఫ్ట్ పండు కింద 5 కోట్ల రూపాయలు మాత్రమే చేనేత సహకార సంఘాల సభ్యులకు మాత్రమే ఉపయోగపడుతుందని తెలిపారు.ఎన్ సి డి సి కి ఐదు కోట్లు, యూనిట్ మాలికి 66 కోట్లు కేటాయించడం వలన చేనేత కార్మికుల దగ్గరకు వెళ్లదు.ఇందులో కేవలం ఐదు కోట్ల రూపాయలు మాత్రమే చేనేత కార్మికులకు లబ్ధి చేకూరుతుందన్నారు.మిగిలిన 110 కోట్లు అలంకారప్రాయంగా ఉందన్నారు.గత ఎనిమిది సంవత్సరాలుగా సహకార సంఘాలకు ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిలు యారన్ సబ్సిడీ, పావలా వడ్డీ, రిబేటు, త్రిఫ్ట్ ఫండ్, మార్కెట్ ఇన్వెస్ట్ బకాయిలు చెల్లించే ఊసే బడ్జెట్లో కనపడటం లేదన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు నేత నేస్తం కంటే మెరుగైన పథకాలు అందిస్తామని చెప్పి బడ్జెట్లో ఆ ఊసే లేకుండా చేశారన్నారు. భారతదేశంలోని అనేకమంది చేనేత కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు పోరాటాలు చేసినందు వల్ల 1985 వ సంవత్సరంలో ఆనాటి ప్రభుత్వం వస్త్ర ఉత్పత్తుల పైన ఉన్నటువంటి 11 రకాల రిజర్వేషన్ చట్టాన్ని పార్లమెంట్లో రూపకల్పన చేసిందన్నారు. అలాంటి చట్టాన్ని ఇప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని తెలిపారు.చేనేత వస్త్రాలపై జిఎస్‌టి, రీయింబర్స్‌మెంట్ అమలు చేస్తామని నమ్మబలికి బడ్జెట్లో పెట్టకపోవడం చేనేత కార్మికులను అవమాన పరచడమైందన్నారు. ఇంత దారుణమైన పరిస్థితి చేనేత కార్మికులు ఎన్నడూ ఊహించుకోలేదన్నారు. ఇప్పుడైనా ప్రభుత్వం మేల్కొని చేనేత కార్మికుల పట్ల బడ్జెట్లో పెట్టాల్సిన అమౌంట్ ని పునరాలోచించి పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ విషయంపై చేనేత కార్మికులకు తగు న్యాయం జరిగే వరకూ పోరాటాలు జరుగుతూనే ఉంటాయని తెలిపారు.

శ్మశానాన్నీ వదలని "కౌస్తుభం"..!

-బరితెగించిన రియల్టర్ పై ఆగ్రహం..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఇటీవల అక్రమ లే ఔవుట్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నా యి. ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదు. పొలాల కు నీరు అందించే కాలువలను కూడా వదిలిపెట్ట కుండా వెంచర్లు వేస్తున్నారు. పంట కాల్వలను పూడ్చి వేసి ప్లా ట్ల విక్రయాలు చేస్తున్నారు. దీంతో వెంచర్లకు ఇరువైపు లా ఉన్న పొలాలకు సాగు నీరు అందక రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం ఈ పరిస్థి తి తోటపల్లిగూడూరు మండలం నరుకూరు గ్రామంలో గల ఓ వెంచర్లో చోటుచేసుకొంది. వివరాల్లోకి వెళితే... రి యల్ ఎస్టేట్ వ్యాపారి ఒకరు నరుకూరు నుంచి కోడూ రు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు (స్టేట్ బ్యాంక్ పక్కన) సర్వే నంబర్

7/ 1, 7/2, 8, 9/ఏ, 9/బి, 10ఏలలోని సుమా రు 8.50 ఎకరాల్లో కౌస్తుభం ఎస్టేట్స్ డివైన్ సిటీ పేరుతో వెంచర్ ఏర్పాటు చేశారు. ఈ ఘనుడు ప్రభుత్వ భూమి, రెండు పారుదల కా లువలనే కాకుండా చివరికి స్మశానా న్ని కూడా విడిచిపె ట్టకుండా దర్జాగా ఆక్రమించి వెంచర్లో కలిపేసుకొన్నాడు. ఈ వెంచర్ కు ఆనుకొని 12 వ సర్వే నంబర్లో 2.70 ఎకరాల స్మశాన భూమి వుంది. ఈ భూ మిలో కొంత స్థలాన్ని రియల్టర్ తన వెంచర్లో కలిసుకొ న్న ట్లు గ్రామస్తులు చెబుతున్నారు. రియల్టర్ ఆక్రమించిన ఈ భూమి విలువ సుమారు రూ. 50 లక్షలకు పైనే వుం టుందని గ్రామస్తులు అంచనా వేస్తున్నారు. సమగ్ర సర్వే చేయిస్తే స్మశాన వాటిక భూమి ఎన్ని సెంట్లు అక్రమణకు గురైందో నిర్ధారణ అవుతుంది. అంతేకాకుండా ఈ రియ ల్ ఎస్టేట్ వ్యాపారి ప్రాథమిక నిబంధనలను గాలికి వది లేశారు. సాధారణంగా వెంచర్లలో పాఠశాల, పార్కు, సా మాజిక భవనం వంటి అవసరాలకు 20శాతం నుంచి 40 శాతం వరకు స్థలాన్ని కేటాయించాలి. 30 అడుగుల విస్తీర్ణంలో రోడ్లను ఏర్పాటు చేయాలి. ఇవన్నీ రికార్డుల్లో ఉన్నట్లు చూపించి క్షేత్రస్థాయిలో మాత్రం సెంటు స్థలం కూడా వదలకుండా రూ.లక్షల్లో విక్రయించి సొమ్ము చేసు కుంటున్నారన్న ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో సంబం ధిత శాఖల ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని కౌస్తుభం పేరుతో వెలసిన అక్రమ వెంచర్ పై చర్యలు తీ సుకొని అక్రమణకు గురైన పారుదల కాలువలు, స్మశాన స్థలాన్ని విడిపించాలని నరుకూరు గ్రామస్తులు విజ్ఞప్తి చే స్తున్నారు.

పనులేమో రూ.4.48 కోట్లు.. రికవరీ మాత్రం రూ.82 వేలు

ప్రజాశక్తి-కోవూరు

మండలానికి సంబంధించి 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యు ఎస్ శాఖకు సంబంధించి మొత్తం రూ.4.48 కోట్లు మేర పనులు చేపట్టినట్లు ఎన్‌ఆర్ఇజిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ గంగాభవాని తెలిపారు. కోవూరులోని ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో శనివారం జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకం కింద చేపట్టిన పనులను గురించి సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హౌసింగ్‌కు సంబంధించి 82వేలు సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్ నుంచి రికవరీ చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. కొన్ని పనులకు సంబంధించి విజిలెన్స్, క్వాలిటీ కంట్రోల్ శాఖలకు దర్యాప్తు చేయాలని సూచనలు ఇవ్వడం జరిగిందని, వారు ఇచ్చిన నివేదిక ప్రకారం సంబంధిత ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా మండలానికి సంబంధించి ఎన్‌ఆర్ఇజిఎస్ పథకం కింద చేపట్టిన పనులకు రికార్డులు నిర్వహణలో పూర్తిగా అలసత్వం ఉందని నివేదికలో తేలిందన్నారు. సంబంధిత ఉద్యోగులకు 10 రోజులు గడువు ఇస్తున్నామని. ఈ గడువు లోపల రికార్డుల నిర్వహణ పారదర్శకంగా చేపట్టాలన్నారు. లేనిపక్షంలో అటువంటి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ పథకం కింద ఉద్యోగ నిర్వహణ చేపట్టే ఉద్యోగులు పనుల విషయంలో అలసత్వం చూపితే అటువంటి వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ఇప్పటికైనా అలసత్వం వీడాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి విజయలక్ష్మి, డ్వామా ఏపీడీ మృదుల, ఎంపీడీఓ శ్రీహరిరెడ్డి, ఎంపీపీ పార్వతి, ఏపీఓ ఇన్‌ఛార్జి సాధిక్, ఎస్ఆర్‌పి నీలకంఠం, మండలంలోని గ్రామాల సర్పంచ్లు, తదితరులున్నారు.

మాట్లాడుతున్నఐసిడిఎస్ అధికారి

జ్ఞాన జ్యోతి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు

జిల్లా వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లోని కార్యకర్తలకు గత నెలలో జ్ఞానజ్యోతి శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ శిక్షణలోని అంశాలను ప్రతి అంగన్వాడీ కార్యకర్త కేంద్రాల్లో అమలు చేసేలా దృష్టి పెట్టాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సీహెచ్ సుశీలాదేవి అన్నారు. స్థానిక పెళ్లకూరు కాలనీలోని అంగన్వాడీ కేంద్రాన్ని శనివారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా అంగన్వాడీ కార్యకర్తలకు కేంద్రాల నిర్వహణ, తదితర అంశాలపై ఇచ్చిన శిక్షణ ఎంతో ఉపయోగకరమన్నారు. ప్రతి అంగన్వాడీ కార్యకర్త కేంద్రాలను ఆదర్శంగా తీర్చిదిద్దటమే కాకుండా ప్రతి కేంద్రంలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా దృష్టి పెట్టాలన్నారు. కేంద్రాల పరిధిలోని బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారంపై మరింత అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ జ్యోతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక, అంగన్వాడీ కార్యకర్త ముత్యాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.